క్లుప్తంగా

'అరుంధతి రాయ్‌పై కేసు ఎత్తివేయాలి'

ఎదులాపురం: ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఎత్తివేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల క్రితం ఆమెపై పెట్టిన కేసును మళ్లీ బయటకు తీసి ఇబ్బందికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు ఉన్నటువంటి రచయిత్రిని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు.

ఛత్రపతి విగ్రహానికి పుష్పాభిషేకం

తాంసి: మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి బుధవారం గ్రామానికి చెందిన యువకులు పుష్పాభిషేకం చేశారు. శివాజీ మహారాజ్ పట్టాభిషేకం అయిన రోజును పురస్కరించుకొని హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, రాజు, కార్తీక్, అశోక్, సాయి, అజయ్, బద్రి పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను నెరవేర్చండి


ఎంపీపీకి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

నేరడిగొండ: విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. బుధవారం మండలంలోని బుగ్గారం (బి) టీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థినులకు అసౌకర్యం కలగకుండా ఉపాధ్యాయులు, సిబ్బంది చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎండీ సద్దాం, వైద్య సిబ్బంది హరికుమార్ గౌడ్, రాంనరేశ్ సికిల్‌సెల్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పరామర్శ

తలమడుగు: మండలంలోని మందగూడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పోశెట్టి, ఎంపీపీ కలాణ్యం లక్ష్మిరాజేశ్వర్, నారాయణ, దేవరావు పటేల్ ఉన్నారు.

నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు

తలమడుగు: నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్‌శాఖ ఏఈ సతీష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈదురుగాలులతో వర్షాలు కురవడం వలన వైర్లు తెగిపోవడం, చెట్లు విరిగి విద్యుత్‌లైన్‌పై పడడంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నామన్నారు. వర్షాకాలం తడిసిన విద్యుత్ స్తంభాలను తాకవద్దన్నారు. విద్యుత్ సమస్యలు ఉంటే సిబ్బందికి తెలియచేయాలని సూచించారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

ఆదిలాబాద్: బడీడు పిల్లలు బడిలో చేర్పించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదిలాబాద్ రైల్వేస్టేషన్లో బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలు చదువుకోవాలని ప్రభుత్వాలు నిర్దేశించడం జరిగిందన్నారు. వారి హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రాజలింగు, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పాష్‌వాన్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్, వినోద్, జగదీశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు


విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్న రైతు

నేరడిగొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో వానాకాలం సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో బుధవారం చేలలో పత్తి, సోయా విత్తనాలు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఒకేసారి వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో కూలీల కొరత ఏర్పడింది.

'సికిల్‌సెల్' నివారణ అందరి బాధ్యత

● ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించిన వైద్యాధికారులు


ఇచ్చోడ: అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సాగర్


నేరడిగొండ: అవగాహన కల్పిస్తున్న హెల్త్ అసిస్టెంట్ నరేందర్


బజార్‌హత్నూర్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ నర్సయ్య


ఆదిలాబాద్‌రూరల్: రక్త పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ రమేశ్


తాంసి: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది


నార్నూర్: అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

నేరడిగొండ: సికిల్‌సెల్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని హెల్త్ అసిస్టెంట్ నరేందర్ అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని తర్నం గ్రామంలో అవగాహన కల్పించారు. సికిల్‌సెల్ వ్యాధి జన్యు వంశపార్యపరంగా సంక్రమిస్తుందన్నారు. జిల్లాలో చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, సికిల్‌సెల్ ఉన్నవారికి ఎనీమియా వ్యాధి సైతం సోకుతుందని తెలిపారు. దీనికి నివారణ ఒక్కటే మార్గమని సూచించారు. అనంతరం గ్రామస్తులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల, ఆశ కార్యకర్త ఆనంద, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: సికిల్ సెల్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జెడ్పీటీసీ మల్లే పూల నర్సయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ భీంరావ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 148 మంది విద్యార్థుల రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, మడవి కృష్ణ, ఎంపీహెచ్‌వో ప్రకాశ్, హెల్త్ సూపర్‌వైజర్ దేవిదాస్, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: సికిల్‌సెల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాగర్ అన్నారు. బుధవారం సికిల్‌సెల్‌పై గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాధి సోకితే రక్తహీనత, దీర్ఘకాల కామెర్లు, కీళ్ల, ఛాతీ దగ్గర నొప్పులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాంసి: సికిల్‌సెల్ వ్యాధి నివారణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ రత్న ప్రభ, మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, చంద్రకళ, చంద్ర, సంతోష్, జానాబాయ్, గోదావరి, భాగ్యవతి, విష్ణుకుమార్ పాల్గొన్నారు.

నార్నూర్: ప్రపంచ సికిల్‌సెల్ నివారణ దినోత్సవాన్ని బుధవారం నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. నార్నూర్ మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలతో పాటు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, గాదిగూడ మండలంలోని ఝరి ఆశ్రమ పాఠశాలలో అవగాహన కల్పించారు. వైద్యాధికారులు రాంబాబు, సంజీవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సికిల్ సెల్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చౌహాన్ నెహ్రూ, రాజేశ్వర్, వైద్య సిబ్బంది చరణ్ దాస్, ఆడే సంజీవ్, చౌహాన్ నాందేవ్, హిమ బిందు, ప్రియాంక, ఈశ్వర్, జవహర్, గోకుల్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: సికిల్‌సెల్ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గండ్రత్ రమేశ్ కోరారు. బుధవారం మండలంలోని అంకోలి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 2047 వరకు సికిల్‌సెల్ వ్యాధిని నిర్మూలించడమే ప్రభుత్వాల లక్ష్యం అన్నారు. అంకోలి వైద్యులు సర్ఫరాజ్, మాజీ ఎంపీటీసీ రమణ, నాయకులు గంగయ్య, అంకోలి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంటే నర్సయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు బొమ్మెత సుభాష్, వసంత, మర్సుకోల లక్ష్మిబాయి, కొడప యశోద, ఆరోగ్య కార్యకర్తలు నల్ల ఈశ్వర్ రెడ్డి, ఈశ్వర్ దేవి, వేణుతాయి, ల్యాబ్ టెక్నీషన్ మడావి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లాలా రాధేశ్యాం వర్ధంతి


నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా వ్యవహరించిన లాలా రాధేశ్యాం 20వ వర్ధంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన సోదరుడు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు లాలామున్న లాలా రాధేశ్యాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి పాల్గొన్నారు.

లాలా రాధేశ్యాంకు ఎంపీ నివాళి

ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరించిన లాలా రాధేశ్యాం 20వ వర్ధంతి కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ హాజరై నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఆయన విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో లాలా రాధేశ్యాం కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

తాంసి: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో నిహారిక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదులు, వంటశాల, నూతన అదనపు గదుల నిర్మాణ పనులు పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట హెచ్ఎం ప్రభాకర్, ఇన్‌చార్జి వార్డెన్ హరీష్, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి కోసం ఆందోళన

● ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు


ఆందోళన చేస్తున్న మహిళలు

నార్నూర్: తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్, ఎస్సీ కాలనీ చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. బుధవారం వారసంత కావడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న సీఐ రహీంపాషా, ఎంపీడీవో జవహర్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. గత నెల రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని, అధికారులు ఎవరూ పట్టించుకోవడం ఆరోపించారు. తాగేందుకు మంచినీరు లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో పైప్‌లైన్ వేసి కాలనీకి తాగునీటి సమస్యలు తీరుస్తామని, అప్పటివరకు గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వీరికి మద్దతుగా అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు సునీల్ చాలుకర్, కాంబ్లె చరణ్ దాస్, మహిళా మండలి నాయకులు పాల్గొన్నారు.

'కనీస వేతనం చెల్లించాలి'


వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఆదిలాబాద్‌టౌన్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో జిల్లా సంక్షేమాధికారి సబితను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు, ఆయాలకు రూ.21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఏ, డీఏలను చెల్లించడంతో పాటు ట్యాబ్‌లు అందించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి విలాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చాయా, చంద్రకళ, జిల్లా కార్యదర్శి సిర్రా దేవేందర్ రాణి, హేమలత, దుర్గా పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం

నేరడిగొండ: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. బుధవారం మండలంలోని కుమారి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ అధికారులు, గ్రామస్తులకు సూచించారు. ఎప్పటికప్పుడు పంచాయతీ కార్మికులు చెత్తాచెదారం తొలగించాలన్నారు. అనంతరం ఎంపీపీఎస్, జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలల్లో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబీన, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం

తలమడుగు: ఆర్టీసీ బస్సులోనే సురక్షితమైన ప్రయాణం సాధ్యమని ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన అన్నారు. బుధవారం మండలంలోని ఆర్లి(కె) గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులకు రోడ్డు భద్రత గురించి వివరించారు. తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరూ ఆర్టీసీ గమ్యం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీసీటీ ప్రేమ్‌సింగ్, విలేజ్ బస్సు ఆఫీసర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధి అరికట్టేందుకు కృషి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్‌రూరల్: సికిల్‌సెల్ అరికట్టేందుకు కృషి చేద్దామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. బుధవారం ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో నేషనల్ సికిల్‌సెల్ ఎనిమియా ఎలిమేషన్ మిషన్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జన్యుపరమైన మార్పులు వచ్చే రక్తహీనతకు మందులు లేవని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యాధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్, అడిషనల్ డీఎంహెచ్‌వో కుడిమెత మనోహర్, విజయ్‌కుమార్, ఆత్రం భాస్కర్, వైద్యాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సూచికబోర్డు ఏర్పాటు

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుంటాల జలపాతం తిలకించేందుకు వచ్చే పర్యాటకుల కోసం అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. జలపాతం వద్ద మెట్ల మరమ్మతులతో పాటు జలపాతం దారి తెలిసేలా సూచిక బోర్డును బుధవారం ఏర్పాటు చేశారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నేరడిగొండ: పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ప్రైవేట్ డిగ్రీ యజమాన్యం బుధవారం శాంతి దీక్ష చేపట్టారు. తెలంగాణలో డిగ్రీ కళాశాలలు నడపడం దుర్భరంగా ఉందని, ఇప్పటికే చాలా కళాశాలలు మూతపడ్డాయన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేందర్, వరప్రసాద్, కార్తీక్, రాజ్‌కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి

బోథ్: పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంను కోరారు. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ సచివాలయంలో కలిశారు. ఉపాధ్యాయుల కొరత గురించి చర్చించారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని సమస్యను పరిష్కరించాలని కోరారు.

22న నాలుగో తరగతి విద్యార్థుల ఎంపిక

నేరడిగొండ: నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయిలో ఎంపిక చేసేందుకు ఈనెల 22న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భూమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న నేరడిగొండలోని జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి మండలస్థాయిలో క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఎదలాపురం: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గురువారం ఉదయం 11 గంటలకు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు


ఇచ్చోడ: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కైలాస్‌నగర్: కేక్‌కట్ చేస్తున్న కంది శ్రీనివాస రెడ్డి

కైలాస్‌నగర్: భారత కాంగ్రెస్ ఆశాకిరణం రాహుల్ గాంధీ అని, త్వరలోనే ఆయన దేశ ప్రధాని కానున్నారని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రజాసేవభవన్‌లో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణుల నడుమ భారీ కేక్ కట్ చేసి ఒకరికొరు తినిపించికున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్, లోక ప్రవీణ్ రెడ్డి, కలాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని మాజీమంత్రి సీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ కేక్‌కట్ చేశాడు. కార్యకర్తలకు కేక్ తినిపించి శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, ముర్తుజా, మునీర్, శాకీర్, అక్బర్, మధుకర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

● ఏఐసీసీ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేఆర్‌కే కాలనీలో గల వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి చంద్రశేఖర్, వేముల నాగరాజు, వెంకట్ రెడ్డి, సురేశ్, దామోదర్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, కొరటి ప్రభాకర్, కుర్ర నరేశ్ పాల్గొన్నారు.

● యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతారెడ్డి, సామ రూపేష్ రెడ్డిలు పాల్గొని రక్తదానం చేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్, నారాయణరెడ్డి, కోటేశ్వర్, గుమ్మడి భీంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. దేశ అభివృద్ధికి ఆయన చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నిసార్, చంద్రయ్య, ఎక్బాల్, రాధాబాయి, సులోచన, దూట రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని కొనియాడారు.

నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్‌చేసి కార్యకర్తులు, నాయకులకు పంచిపెట్టారు. పార్టీ బలోపేతం, కాంగ్రెస్ ఆశయం కోసం పని చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవరావు లోకండే, ఉత్తం రాథోడ్, షేక్ దాదేఅలీ, హైమద్, మహేందర్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ ఫ్లెక్సీ ఎదుట కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఫైజుల్లా ఖాన్, నాక్లే రాందాస్, మినక సుధాంరెడ్డి, గుండవార్ సంజయ్, వాంఖడే వామన్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు బోథ్ ఎమ్మెల్యే మద్దతు


మద్దతు తెలుపుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఎంపీలపై అక్రమ దాడులు, అరెస్టులను ఖండిస్తూ బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ఎంపీలు చేపట్టిన ధర్నాకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీల సేవలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలకు నిస్వార్థంగా చేస్తున్న సేవలను చూడలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ దాడులు, అరెస్టులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినోద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899